శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త



## రాజకీయ జన్మనిచ్చిన బోగోలుకు రుణపడి ఉంటా



**బిట్రగుంట, మే 22 ప్రభాతవార్త** తాను ఎటువంటి ఉన్నత పదవులు అలంకరించినా రాజకీయంగా తనకు జన్మనిచ్చిన బోగోలు మండలానికి రుణపడి వుంటానని రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు యాదవ్ చెప్పారు. బోగోలు గ్రామ పంచాయతీలో జరిగిన వాలంటీర్ల వందన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన బోగోలు మండలంలో అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. బోగోలు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సహకారం తీసుకుంటానన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులలో వాలంటీర్లు చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, గ్రామసర్పంచ్ అనిత, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, పార్టీ సీనియర్ నేతలు టి.పెంచలయ్య, టి.రమణయ్యనాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వైద్యంలో నైపుణ్యం పెంచుకోవాలి



**నెల్లూరు మే 22, ప్రభాతవార్త-వైద్యం** వైద్య వృత్తిలో ఆధునికంగా వస్తున్న సేవలను గుర్తించి అందుకు అనుగుణంగా శిక్షణ పొందుతూ నైపుణ్యం పెంపొందించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. నూతనంగా విధుల్లో చేరిన జిల్లాలోని మల్టీలెవల్ హెల్త్ ప్రొవైడర్స్‌కు దర్గామిట్టలోని మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో బేసిక్‌లైఫ్ సేవింగ్ స్కిల్స్‌పై వారం రోజులపాటు జరగనున్న శిక్షణను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌హెచ్‌సీలు డాక్టర్లతో సమానమన్నారు. అందువల్ల ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా పాముకాటు, తేలుకాటు, గాయాలు, స్ట్రోక్ తదితరాలకు సంబంధించినప్పుడు చేయాల్సిన ప్రథమ చికిత్సల గురించి నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ డాక్టర్ హరిశ్చంద్రసతీష్, డాక్టర్ బ్రహ్మేశ్వర్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైకు తరలిస్తున్న 50 కేజీల గంజాయి పట్టివేత



**నెల్లూరు(క్రైం),మే22ప్రభాతవార్త** ఆంధ్రా, ఒడిస్సా సరిహద్దు ప్రాంతల నుండి చెన్నైకు గంజాయి అక్రమ రావాణా చేస్తున్న 6 మంది నిందితులను పట్టుకోని వారి నుండి 50 కేజీల గంజాయి, రెండు కార్లు పోలీసులు స్వాధీనపరచుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఏస్పీ డాక్టర్ కె.తిరుమళేశ్వర రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్టాన్ని గంజాయి రహిత రాష్టముగా తీర్చిదిద్దుటలో బాగంగా యువతా మేలుకో..భవితను మలుచుకో..డ్రగ్స్‌ను వదులుకో అన్న నినాదంతో టోల్‌ఫ్రి నెం 14500 ప్రవేశ పెట్టి ప్రజలలో అవగాహ పెంపొందించినట్లు తెలిపారు. అందులో బాగంగా జిల్లా ఏస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఏస్పీ(అడ్మిన్) డి.హిమావతి పర్యవేక్షణలో, కావలి డిఏస్పీ యం.వెంకటరమణ ఆదేశాలతో కావలి రూరల్ సిఐ యం.రాజేష్ వారి బృందానికి వచ్చిన సమాచారంతో కావలి బైపాస్ రోడ్డు పక్కన వున్న హోటల్ విఎస్9 గ్రాండ్ దగ్గర గంజాయి అక్రమ రవాణా చేస్తున్న గుములూరు అనంత శివప్రసాద్, కామిరెడ్డి శ్రీను, అంగ రాజేష్, కాకర ప్రేమ్ కుమార్, గోరాసి రాజా, వీరపల్లి రాజా అనే అరుమంది అనుమనితులను ఆదుపులోకి తీసుకోని విచారించగా హ్యుండాయ్ కంపెని కారు, సుజికి కంపెనీ కారుతో పాటు 50 కేజీల గంజాయిని స్వాధినపరుచకోని కేసు నమొదు చేశారు. అరుగురు నిందితులలో ముగ్గురు నిందితులు గతంలో అనేక కేసులలో వున్నట్లు ఏస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఏస్పీ తిరుమళేశ్వర రెడ్డి మాట్లాడుతూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చి దిద్దటమే ధ్యేయమన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచి నిఘ బృందాలతో జిల్లాలో విసృతంగా తనిఖీలు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సైతం గంజాయి అమ్మకాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చాకచక్యంగా గంజాయి ముఠాను పట్టుకున్న కావలి రూరల్ పోలీసులను ఏస్పీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఆడిషనల్ ఏస్పీ హిమవతి పలువురు డిఏస్పీలు, సిఐలు, ఎస్ఐలు వున్నారు.

## కమ్యూనిటీ హాల్ పనులపై ఆంక్షలు



**నెల్లూరు మే 22, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ పనులపై ఆంక్షలు విధించారు. సేకరించిన సమాచారం మేరకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి ఈ నెల 23వ తారీఖున కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఇటుక రాళ్ళ సేకరణ పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే సోమవారం సాయంత్రం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఇచ్చిన లేఖతో వేదాయపాళెం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆ పనులను నిలుపుదల చేయించారు. ప్రభుత్వం కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడంతో చేపట్టిన ఈ పోరుబాట పనుల వల్ల అలజడి రేగే అవకాశం ఉందని మైనార్టీ వెల్ఫేర్ అధికారి లేఖ సారాంశం. ఈ విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి హుటాహుటిన ఆ నిర్మాణ స్థలానికి చేరుకున్నారు. అక్కడకి చేరుకున్న కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి నేరుగా అక్కడకి చేరుకుని ఇది ఇప్పటి విషయం కాదని గత నాలుగేళ్ళ నుండి పెండింగ్‌లో ఉన్న విషయాన్ని తెలియచేశారు. అయితే సీఐ ఎమ్మెల్యేతో ఇక్కడ ఎలాంటి ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టకూడదని, ఎలాంటి కార్యక్రమాలైన చేపడితే మత కలహాలు రేగే అవకాశాలు ఉన్నాయని మైనార్టీ వెల్ఫేర్ అధికారి తమకు లేఖను పంపించారని అందువల్ల ఇక్కడ ధర్నా, నిరసన కార్యక్రమాలను నిలిపివేయాలని ఆయన ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి ఏది ఏమైనా మంగళవారం ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి తీరుతామని ఆయన తెలిపారు. దాంతో సీఐ ఎట్టి పరిస్థితుల్లో కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రభుత్వ ఆదేశానుసారం జరగనివ్వబోమని ఆయన అన్నారు. అది ఎలా అడ్డుకుంటారో తాను చూస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. కొద్దిసేపు వారి మధ్య వాగ్వివాదం చోసుచేసుకుంది. ఎట్టి పరిస్థితుల్లో ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టి తీరుతానని తీవ్రస్థాయిలో సీఐకి ఎమ్మెల్యే చెప్పారు.

## ముగిసిన వింజేటమ్మ బ్రహ్మోత్సవాలు



**వింజమూరు, మే22 ప్రభాతవార్త:** వింజమూరులోని నైరుతీ దిక్కున కొండపై కొలువదీరి ఉన్న శక్తిస్వరూపిణి శ్రీవింధ్యపరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చివరి రోజున శాంతిస్వరూపిణి వింజేటమ్మ తల్లి అలంకారంలో భక్తులకు దేదీప్యమానంగా దర్శనమిచ్చారు. మోటచింతలపాళెం, యర్రబల్లిపాళెం, కొత్తూరు, నడిమూరు, పాతూరు తదితర ప్రాంతాల మీదుగా ఉత్సవం సాగుతూ భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# ప్రజల నుండి వచ్చే అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించండి



**నెల్లూరు అర్బన్, మే22, ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను జేసీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమంయలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కిందస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినప్పుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో చిరంజీవి, డిఆర్డిఎ, మెప్మా, హౌసింగ్, ఐసిడిఎస్ పిడిలు, సాంబశివారెడ్డి, రవీంద్ర, వెంకటదాస్, సౌజన్య, డిఎంహెచ్వో పెంచలయ్య, డిపిఓ సుస్మిత, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వడ్లపూడిలో గడపగడపకు మనప్రభుత్వం

**మనుబోలు, మే22, ప్రభాతవార్త:** మండలంలోని వడ్లపూడిగ్రామంలో సోమవారం సాయంత్రం గడప, గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఆగ్రామ వై.సి.పి నాయకులు రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్బంగ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి గడప, గడపకువెళ్ళి కరపత్రాలను పంచిపెట్టి పొద్దుపోయేవకరువడ్లపూడి గొట్లపాళెం గ్రామాలలో విసృతంగా పర్యటించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న గడప, గడపకు ప్రభుత్వ కార్యక్రమం వినూత్న, విశిష్టమైనదిని మంత్రి తెలిపారు. అదికారపార్టీలోవుండి గ్రామలకెళ్ళి ప్రజలసమస్యలు తెలుసుకొని వాటిని అమలుచేసిన ప్రభుత్వం తమ ప్రభుత్వమని చెప్పారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తూ ఈకార్యక్రమంద్వారా సమీక్షించుకొని ప్రజలకు అనువైన పనులు చేస్తున్నామని తెలిపారు. వడ్లపూడి గ్రామంలో 2.40లక్షల అభివృద్ధి పనులు మంజూరుచేశామని కోటి 15లక్షల పనులు ప్రారంబించామని చెప్పారు. తమ ప్రభుత్వంద్వారా లబ్దిపొందిన వారు ఆశీస్సులు అందించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కోరుతున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు పగటికలలు కంటున్నాడని వచ్చేయేడాది ఎన్నికల్లో వై.సి.పి తప్పక గెలుస్తుందని మంత్రిదీమా వ్యక్తంచేశారు. చెర్లోపల్లి సచివాలయంలో మంగళవారం జరిగే గడప, గడపకు కార్యక్రమంతో మండలంలో ఈకార్యక్రమం దిగ్విజయంగా పూర్తిచేసినట్లు మంత్రి హర్షం వ్యక్తంచేశారు. మంత్రికి బైక్‌ర్యాలీతో అపూర్వస్వాగతం పలికారు. వడ్లపూడి వై.సి.పినాయకులు ఈగ సురేష్, సర్పంచ్ రమాదేవి, కోసూరి వెంకటేశ్వర్లు, ఉప్పాల పెంచలయ్య, ఎస్ రాధయ్య, ఎస్ నారాయణ గొట్లపాళెం వైకాపా నాయకులు పందిళ్ళపల్లి రాఘవరెడ్డి, బత్తల వెంకటేశ్వరరెడ్డి, సన్నారెడ్డి శేఖర్‌రెడ్డి, గండవరపు ప్రతాప్‌రెడ్డి, మండల వై.సి.పి నాయకులు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, జెట్టి సురేంద్రరెడ్డి, గుమ్మడి వెంకటసుబ్బయ్య, ఎం.పి.పి గుండాల వజ్రమ్మ, తహసిల్‌దార్ లక్ష్మీనారాయణ, ఎం.పి.డి.ఓ గండవరపు వెంకటేశ్వర్లు, డి.ఇ సూర్యచంద్రశేఖర్, ఎ,ఇలు రవికుమార్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్ ఎస్.కె మస్తానమ్మ, సూపర్‌వైజర్ ఆదినారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకరాయి బట్టీల వద్ద వ్యక్తి దారుణ హత్య



**కోవూరు మే 22 ప్రభాతవార్త** తేలికపాటి చిన్న విషయం కారణంగా ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన కోవూరు మండలం జమ్మిపాళెం సమీపంలోని ఇటుకరాయి బట్టీల ప్రాంతంలో సోమవారం సాయింత్రం నెలకొంది. కోవూరు సిఐ రామకృష్ణారెడ్డి సమాచారం మేరకు ఈప్రాంతంలో బట్టీలు నిర్వహించే వ్యక్తి వద్ద ఒరిస్సాకు చెందిన కూలీలు పనిచేస్తున్నారు. సోమవారం సాయింత్రం మాదవ్‌యాదవ్, యోగేంద్రరాణా, పకిరాబంచా అనే వ్యక్తుల మద్య ఇటుక రాళ్ళు ఎన్ని కోసావు అనే విషయమై ఇరువురు వ్యక్తుల మద్య తలెత్తిన వివాదం దారుణ హత్యకు దారి తీసింది. మాదవ్ యాదవ్‌ను యోగేంద్రరాణ, పకిరాబంచాలు కత్తితో పొడిచారు. దీంతో ఆ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. కేవలం తేలికపాటి వివాదం హత్యకు దారి తీయడం పట్ల ఇటుకబట్టీల యజయాని ఆవేదన వ్యక్తం చేస్తునా న్నరు. ఈమేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టు మాష్టరంకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. నిందితులు ఇరువురు పరారిలో ఉన్నారు. ఈ మేరకు సంఘటనా స్థలంలో కోవూరు సిఐ రామకృష్ణారెడ్డి చుట్టుపక్కల వారిని హత్యకు దారితీసిన విషయమై విచారణ జరిపారు.

# అక్రమ గ్రావెల్ మాఫియా గుట్టురట్టు చేసేదాకా పోరాటం చేస్తాం



**కావలి, మే 22 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్లాది రూపాయలు నష్టం కలిగిస్తూ కావలి నియోజకవర్గంలో ప్రతి నిత్యం 400 అక్రమ గ్రావెల్ టిప్పర్లు పైబడి తరలివెళ్తున్నాయని, ఈ అక్రమ గ్రావెల్ మాఫియా గుట్టురట్టు చేసేదాకా పోరాటం చేస్తూనే వుంటామని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరికలు చేశారు. అక్రమ గ్రావెల్ తరలింపుదార్లపై కఠినమైన చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మాలేపాటి, టిడిపి నేతలు ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఎండను సైతం లెక్కచేయకుండా బైఠాయించి నిరసన నినాదాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్రమ గ్రావెల్ తరలింపుపై సంబంధిత అధికారులు హామీ ఇచ్చేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని మాలేపాటి హెచ్చరించారు. పోలీసులకు, టిడిపి నేతల మధ్య కొంతసేపు వివాదం జరిగింది. ఆర్డీవో కార్యాలయ ఆవరణలో పోలీసులు భారీగా మోహరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాలేపాటి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో అడ్డుఆపు లేకుండా అక్రమంగా యథేచ్ఛగా గ్రావెల్‌ని తరలిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. దీనినిబట్టి చూస్తే కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కావలి ఆర్డీవో, మైనింగ్, పోలీస్ అధికారులు, వైసిపి నేతలకు ఎవరెవరికి ఎంతెంత ముడుపులు వెళ్తున్నాయో చెప్పాలన్నారు. ప్రస్తుతం గ్రావెల్ టిప్పర్ 7 వేల రూపాయలు పలుకుతుందన్నారు. రోజుకు నాలుగైదొందలు పైబడి గ్రావెల్ తరలిస్తున్నారన్నారు. కావలిలో పంచభూతాల్ని దోపిడీ చేస్తున్న ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై చర్యలు చేపట్టాలన్నారు. అధికారుల, పాలకుల దోపిడీకి అంతం లేదా అని ఆయన ప్రశ్నించారు. గ్రావెల్ మాఫియా గురించి మైనింగ్ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో చెప్పాలన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అధికార వైసిపి నాయకులు గ్రావెల్, మట్టి, ఇసుక, సహజ వనరుల దోపిడీ యథేచ్ఛగా సాగిస్తున్నారన్నారు. కావలి మండలంలోని రుద్రకోటలో వంద అడుగుల లోతు వరకు మట్టి తవ్వి రాత్రింబవళ్లు పదికిపైగా జెసిబిలు ఏర్పాటు చేసి వందలాది టిప్పర్లలో గ్రావెల్‌ని అక్రమంగా తరలిస్తున్నారన్నారు. బోగోలు మండలంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న గ్రావెల్ మాఫియా అక్రమాలపై ప్రతి నిత్యం మీడియాలో వస్తున్నా అధికారులు స్పందించకపోవడం అవినీతే అందుకు నిదర్శనమన్నారు. ఈ విషయంపై టిడిపి జిల్లా నాయకులతో తాము పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అక్రమాలను అరికట్టాలని అధికారులను కోరేందుకు వచ్చినా పోలీసులు చుట్టుముట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వైసిపి నేతలు నిన్నగాక మొన్న కావలి ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుంటే పోలీసులు దగ్గరుండి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదన్నారు. ఇది ఎంతవరకు న్యాయమన్నారు. ఈ కావలి ఎమ్మెల్యేకు దమ్ము, ధైర్యం, మగాడైతే ఈ అవినీతి అక్రమాలపై చర్చకు సిద్ధం కావాలని సవాల్ చేశారు. వైసిపికి టైం దగ్గరపడిందని, అధికారులు ఎమ్మెల్యేకు బానిసలుగా పనిచేయవద్దని మాలేపాటి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, మొగిలి కల్లయ్య, ఏగూరి చంద్రశేఖర్, అన్నపూర్ణ శ్రీను, తటవర్తి వాసు, దేవకుమార్ మాదిగ, చవల రామకృష్ణ, పోతుగంటి శ్రీకాంత్, సూరిశెట్టి రామకృష్ణ, మంచాల ప్రసాద్, ఉప్పుటూరి బాలగురుస్వామి, ఆత్మకూరి నాగరాజు, శానం హరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. పోలీసుల చర్చల ఫలితంగా కావలి ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రాన్ని మాలేపాటి నేతలతో అందజేశారు.

# దోపిడీ ప్రభుత్వాన్ని గద్దె దించండి: సోమిరెడ్డి




**ఆత్మకూరు, మే22ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం నయవంచన పాలన సాగిస్తూ ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్న ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దె దించాలని మాజీ మంత్రి , తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు. ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా ఆత్మకూరు మండలం కరటంపాడులో సోమవారం రాత్రి ఎన్‌టిఆర్‌విగ్రహాన్ని ఆవిష్కరించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సారథ్యంలోని తెలుగుదేశంపార్టీ ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుష్కవాగ్దానాలు, శూన్య హస్తాలతో నయవంచన పాలన సాగిస్తున్నా రన్నారు .వైసిపి నాయకులు గ్రామ నుండి రాష్ట్రా స్థాయి వరకు ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపించారు. పేద ప్రజలకు దక్కాల్సిన ఇసుక, గ్రావెల్‌ను దందాచేస్తూ వైసిపి నాయకులు కోట్లు వెనకేసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గంలో ఈ దందా నిర్విరామంగా కొనసాగుతున్నా పట్టించుకునే నాధుడే లేడన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా దివంగత నేత ఎన్‌టి రామారావు ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కిలో 2రూపాయలకు బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, పెన్షన్ పథకం , మహిళలకు ఆస్థిహక్కు లాంటి పథకాలు పేద ప్రజల హృదయాల్లోచిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు ప్రపంచంలోని 55దేశాల్లో ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఎన్‌టిఆర్ సినీపరిశ్రమలోను, రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందారన్నారు. ఆయన సారథ్యంలో స్థాపించిన తెలుగుదేశం పార్టీ అప్రతిహాసంగా ముందుకుసాగుతుందన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదరవిచంద్ర మాట్లాడుతూ ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు సందర్భంగా కరటంపాడులో ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర ఆర్గనైజింగ్‌కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబును, గ్రామ నాయకులను ఆయన అభినందించారు. ఎన్‌టిఆర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి జిల్లాలో , రాష్ట్రస్థాయిలో పార్టీలకతీతంగా ప్రజల సహకారం, పార్టీల మద్ధతు ఉంటుందన్నారు. కరటంపాడులో మాత్రం విగ్రహ ఏర్పాటు సందర్భంలో కొందరు నాయకులు అడ్డంకులు, ఆటంకాలు కల్పించడం శోచనీయమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. గూటూరు మురళీకన్నబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో రాయలసీమ పట్టభద్రుల శాసనసమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, వెంకటగిరి, ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, కంభం విజయరామిరెడ్డి, బొల్లినేని రామారావు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్, పులివెందలటిడిపి నాయకులు రాంగోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం నుండి టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వడదెబ్బ నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి



**కావలి, మే 22 ప్రభాతవార్త:** సామాన్య ప్రజలు ఎవరు వడదెబ్బ బారినపడకుండా స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించాలని కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్ తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం రెడ్‌క్రాస్ రూపొందించిన వడదెబ్బ అవగాహన గోడపత్రికలను ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ, వార్డు సచివాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో వాయిస్ మెసేజ్‌ల ద్వారా సామాజిక మాధ్యమాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. తద్వారా వడదెబ్బ ప్రాణనష్టాలను నియంత్రించాలని ఆర్డీవో శీనానాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి శాఖ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ వస్త్ర వ్యాపారి విశ్వనాధుని వెంకట సత్యనారాయణ అస్తమయం



**కావలి, మే 22 ప్రభాతవార్త:** కావలి పట్టణ టంగుటూరి వారి బజారులో నివసిస్తున్న ప్రముఖ వస్త్ర వ్యాపారి విశ్వనాధుని వెంకట సత్యనారాయణ(87) అస్తమయం చెందారు. ఆయన అంత్యక్రియలు సోమవారం జరిగాయి. ఆయన మృతదేహాన్ని బిజెపి రాష్ట్ర నేత, బోర్డు ఆఫ్ ట్రేడ్ సభ్యులు కందుకూరి వెంకట సత్యనారాయణ సందర్శించి పూలమాల వుంచి నివాళులర్పించారు. పట్టణంలోని వస్త్ర, తదితర వ్యాపారస్తులు, పట్టణంలోని ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుమారులు కిషోర్, రవిలను పరామర్శించి ఓదార్చారు.

## బాడీ బిల్డింగ్ పోటీల్లో 165 మంది క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయం




**కావలి, మే 22 ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ కావలిలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీలలో 165 మంది క్రీడాకారులు పాల్గొనడం ఎంతైనా అభినందనీయమని రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. కావలి పట్టణంలోని పిహెచ్‌ఆర్ఆర్ కళ్యాణమండపం (స్పందన థియేటర్)లో రాష్ట్ర స్థాయి మెన్ అండ్ ఉమెన్ ఫిజికల్లీ ఛాలెంజ్‌డ్ బాడీ బిల్డింగ్ పోటీలు జిల్లా జనరల్ కార్యదర్శి బెల్లంకొండ జగన్, గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్‌ల సారధ్యంలో ఉత్కంఠభరితంగా జరిగాయి. ఈ పోటీల విజేతలకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి




ప్రతాప్‌కుమార్‌రెడ్డిల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. కావలిలో ఈ పోటీల్ని తరుచుగా నిర్వహించడం పట్ల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. శరీర సౌష్టవ పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుంచి 165 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనడం పట్ల నిర్వాహకుల కృషి ప్రశంసనీయమన్నారు. ఈ పోటీలలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఇద్దరు మహిళలు డెమోలు ఇవ్వడం కూడా ప్రత్యేకతను చాటిచెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ అసోసియేషన్ జనరల్ కార్యదర్శి బెల్లంకొండ జగన్,గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్‌లు మాట్లాడుతూ ఎంతో వ్యయప్రయాసాల కోర్చి కావలి ప్రజల మానసికొల్లాసం కోసం క్రీడాకారుల పోటీల ప్రతిభను చాటిచెప్పేలా కావలిలో నిర్వహించడం జరిగిందన్నారు. 55,60,65,70,75,80,85,90 కేజిల విభాగాలలో ఈ శరీర సౌష్టవ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుంచి క్రీడాకారులు తరలివచ్చి పోటీలలో ప్రదర్శించడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. ఈ పోటీలలో ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్ విశాఖపట్నానికి చెందిన




హేమంత్‌కుమార్‌రెడ్డి కైవసం చేసుకున్నారన్నారు. 35 వేల రూపాయల నగదు, షీల్డ్ అందజేసి సత్కరించడం జరిగిందన్నారు. ప్రతి విభాగానికి మూడు ప్రైజ్‌లు క్రింద 5 వేలు, 3 వేలు,2 వేలు నగదుతో పాటు షీల్డ్‌ని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీద, ప్రతాప్‌రెడ్డిలతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, బాడీ బిల్డింగ్ పోటీలకు ఇంటర్నేషనల్ జడ్జి కమిటీ చైర్మన్ తమిళనాడుకు చెందిన అరసు, రాష్ట్ర అధ్యక్షులు స్వామి రమేష్‌కుమార్, కావలికి చెందిన ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మంచికంటి రామస్వామి, డాక్టర్ మాధవరెడ్డి, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, ఈతముక్కల బాలమురళిరెడ్డి, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.




## చంద్రా తల్లి సుభద్రమ్మకు నేతలు నివాళులు



**వరికుంటపాడు, మే22, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ సీనియర్‌నయకులు చంద్రా ఉమామహేశ్వరరావు తల్లి సుభద్రమ్మ పెద్దఖర్మ సందర్భంగ నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి,ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి,మజీ ఎం.ఎల్.ఎలు బొల్లినేని వెంకటరామారావు,కంభం విజయరామిరెడ్డి,రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి,ఉదయగిరి మాజీ ఎ.ఎంసి చైర్మన్ ఆలీఅహమద్,సీతారామపురం మాజీ జట్.పి.టి.సి దుగ్గిరెడ్డి గురువారెడ్డి,మాజీ ఎ.ఎమ్.సి చైర్మన్‌లు చంద్రా మధుసూదన్‌రావు,మన్నేటి వెంకటరెడ్డిఅంద్రా నాగిరెడ్డి,కాకర్ల ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్,మాజీ జట్.పి చైర్మన్ చెంచల్‌బాబుయాదవ్,ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ దుద్దుకూరు రమేష్‌నాయుడు,వరికుంటపాడు జట్.పి.టి.సి సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర,నేతలు పాముల రమణయ్య,చక్కా సాయిసునీల్,అల్లూరు రాజు,సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి,శ్రీధర్‌రెడ్డి,అన్నాబత్తిన మాధవ,తదితర నేతలు సుభద్రమ్మ చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు.ఈసందర్బంగ ఎం.ఎల్.ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతు తనస్నేహితుడు ఆత్మీయుడైనటువంటి చంద్రా ఉమామహేశ్వరరావు తల్లి సుభద్రమ్మ మృతిచెందడం తీరనిలోటని అన్నారు.ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడ్ని ప్రార్దిస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో గంగవరపు సుబ్బారావు,గుంటుపల్లి రామాంజనేయులు,అంద్రా బాలగురవారెడ్డి,వేళ్ళపూడి వెంకటరత్నం,రావెళ్ళ నాగేంద్ర,మందలపు తిరుపతి నాయుడు,మాగంటి శ్రీనివాసులు,శ్రీనివాసులరెడ్డి,తెల్లగొర్ల వెంకటయ్య,పావులూరి నాగేంద్రబాబు,మజ్జే లక్ష్మీనారాయణ మానం మస్తానయ్య,బత్తిన రాజేంద్ర,గుర్రం కొండల్‌రావు,కుందూరు కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ కార్యాలయం ప్రారంభం

**మనుబోలు, మే22, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టి కార్యాలయాన్ని మాజీ వ్యవసాయ మంత్రి,తెగుదేశంపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిసోమవారం ప్రారంబించారు.ఈసందర్బంగ పార్టీలో 30మందిని కండువాలుకప్పి సోమిరెడ్డి ఆహ్వానించారు.వీరిలో అరుందతివాడకు చెందిన మద్దాలి సమాది సమక్షంలో తాడిపర్తి బాబు,సుబ్రమణ్యం,రఘు,ఏకలవ్య బాబు,పలువురికి పార్టీలోకి కండువాకప్పి ఆహ్వానించారు.మడమనూరుకు చెందిన సి.పి.ఐపార్టీ మండలకార్యదర్శి కాలగంజల చైతన్య త్వరలో టి.డి.పిలో చేరుతున్నట్లు ప్రకటించారు.సోమిరెడ్డివెంట మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి చాలాఏళ్ళ అనంతరం మనుబోలుకు రావడం విశేషం.దివంగత తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు ఎన్.టి.రామారావు విగ్రహాన్ని సోమిరెడ్డి ఆవిష్కరించారు.అక్కడే పార్టీ జండాను ఎగురవేశారు.ఉమ్మడి తిరుపతి జిల్ల సూళ్ళూరుపేటకు చెందిన వేనాటి సతీష్‌రెడ్డి నాయకులకు కార్యకర్తలకు అభివాదం చేయడం కనిపించింది. ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి,పచ్చిపాల రామిరెడ్డి,చేరెడ్డి కోదండరామిరెడ్డి,కలికి రమేష్‌రెడ్డి,బొమ్మి సురేంద్ర,గుమ్మడి రాజాయాదవ్,టి మస్తాన్‌బాబు, బొద్దులూరుమల్లికార్జుననాయుడు, నరాయణనాయుడు,కరియావుల మధునాయుడు,శివుడు రాజాగౌడు, వినోద్,మస్తాన్, మారంరెడ్డి రమణారెడ్డి,రాయపాటి కిరణ్‌కుమార్,తుమ్మలచర్ల ఆంజనేయులు,యాళ్ళ యానాదినాయుడు, అన్నారపు రఘురామయ్య,సుందరం,చదవవాడ కృష్ణంనాయుడు,చిట్టిబాబు,చల్లగిరి ప్రసాద్‌కలికి సుదీర్‌రెడ్డి,పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి,రావుల అంకయ్య,టి నాగబూషణంగౌడు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కార్యాలయంలో స్పందన నిర్వహించిన ఎస్పీ




**నెల్లూరు(క్రైం), మే22ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యలయంలో సోమవారం జిల్లా ఏస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వర రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ స్పందనలో ఆయన ప్రజల నుండి వివిద సమస్యలపై 94 అర్జీలుస్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిద సమస్యలపై పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతోసిబ్బంది ఓర్పుగా గౌరవంగా వ్యవహరించి వారి సమస్యలను సావధానంగా విని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.తప్పుడు పత్రాలు సృష్టించి మేసం చేసే ఫిర్యాదులలో డాక్యుమెంట్స్ క్షుణ్ణంగా పరిశీలించి రిజిస్ట్రేషన్,రెవెన్యూ,రవాణా సంబందింత శాఖల అధికారుల ధృవీకరణ పోంది స్వతర చర్యలు తీసుకోవాలన్నారు.సీనియర్ సిటిజన్ హక్కుల పరిరక్షణలో శ్రద్ధ వహించి భాద్యతగా వ్యవహరించాలని కోరారు. వరకట్న అనుమానాస్పద మరణాలు,వంటి తీవ్రమైన కేసుల దర్యాప్తులను లోతుగా పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు.మిస్సింగ్ కేసుల విషయంలో సాంకేతికను వినియోగించుకోని వాటిని చేదించాలని,దోంగతనం కేసులు చోధించి రికవరి సోమ్మును న్యాయస్థానాలద్వారా భాదితులకు ఆందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏస్పీ(ఆడ్మిన్),ఎస్‌సి,ఎస్‌టీ సెల్ డిఏస్పీ,రూరల్‌డిఏస్పీ, ఎఆర్ డిఏస్పీ తదితరులున్నారు. స్పందనకు ఏస్పీకి సమస్యలు తెలుపుకునేందుకు వచ్చిన ఫిర్యాదు దారులకు మద్యాహ్న భోజనం, మజ్జిగను ఏస్పీ ఏర్పాటు చేశారు.

## ఉపకరణాల గుర్తింపు శిబిరానికి విశేష స్పందన



**ఆత్మకూరు, మే22ప్రభాతవార్త:** ఆత్మకూరు జూనియర్ కళాశాల మైదానంలో దివ్యాంగులకు ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం , సాధికారిత మంత్రిత్వ శాఖ ఆలింకో ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో నియోజకవర్గంలోని పలు మండలాల నుండి 170మంది దివ్యాంగులకు పరిక్షలు నిర్వహించారు. 21,10,494రూపాయల విలువైన 238 దివ్యాంగ ఉపకరణాల కోసం గుర్తించినట్లు దివ్యాంగ సంక్షేమ శాఖ ఎడి ఎస్.అక్బర్‌అలీ తెలిపారు. దివ్యాంగులకు మోటరైజ్డ్ వీల్‌చైర్స్, హ్యాండ్‌స్టిక్స్, ఫోల్డింగ్ వీల్‌చైర్స్, వాకింగ్ స్టిక్స్ , హియరింగ్ ఎయిడ్స్, వీల్‌చైర్స్ విత్ కమోడ్, ట్రైసైకిల్ కన్వర్షనల్ రైట్‌హా ంయడ్ డ్రైవ్ తదితరాలుగా గుర్తించామన్నారు .ఈశిబిరానికి వచ్చిన దివ్యాంగులు, వారి సహాయకులకు , వైద్యబృందానికి ఆలింకో సిబ్బంది, అధికారులకు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూఉ డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా భోజన వసతి కల్పించారు. అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి శిబిరాన్ని విజయవంతం చేశారు. వారికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జి.వెంకటర మణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, జడ్పీటిసి సభ్యులు ప్రసన్నలక్ష్మి, , ఎంపిడిఒ శ్రీనివాసులు, మండలాధ్యక్షులు కేతా వేణుగోపాల్‌రెడ్డి, వైసిపి లీడర్స్ ఇందూరు వెంకటరమణారెడ్డి, జి.మునిరెడ్డి, , నోటి వినయ్‌కుమార్‌రెడ్డి , వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో పోటీతత్వం పెరగాలి



**రాపూరు, మే22ప్రభాతవార్త:** విద్యార్థులలో పోటీ తత్వం పెరగాలని రాపూరు గ్రంధాలయ అధికారిణి ధనమ్మ తెలిపారు. వేసవి శిక్షణా తరగతులలో బాగంగా సోమవారం గ్రంధాలయానికి వచ్చిన విద్యార్దులతో ఆమె మాట్లాడుతూ గోప్ప,గోప్ప,పరిశోధకలు,మేదావులు చరిత్రకు సంబందించిన గ్రంధాలు చదివినప్పుడు వారికి ధీటుగా మనం కూడా ఎదన్నా సాధించాలనేపోటీ తత్వం పెరిగితే చదువులలో మంచి పలితాలు సాధించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరు పోటీ తత్వాన్ని ఆలవరచుకున్నప్పుడే మంచి పలితాలను సాధించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ సహాయకుడు వెంకటేశ్వర్లు, విద్దార్ధులు వున్నారు.

## ప్రతి కుటుంబానికి నేదురుమల్లి పలకరింపు



**రాపూరు, మే22ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్,వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమర్ రెడ్డి ఉత్సాహంగా దుసుకెల్తున్నాడు. సోమవారం రాపూరు బిట్ 2 సచివాలయం పరిధిలోనిమసీదుపేట,ఇందిరా కాలనీ,మద్దెలమడుగు ,నవాబుపేట ఎస్‌టీ కాలనీ, తెలుగుగంగ కాలనీలలో నేదురుమల్లి రాంకుమర్ రెడ్డి,యంఎల్‌సీ మేరిగ మురళీధర్‌తో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన పర్యటించిన ప్రతి గ్రామంలో,ప్రతి కాలనీలో ప్రతి ఒక్క నివాసానకి వెల్లి రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన పధకలను,సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరించి వారికి ఆ పధకాలు వస్తున్నాయా లేదా అన్న విషయాలు ఆరా తీస్తున్నారు. దీంతో పాటు ఆయన తన పర్యటనలో సంబందిత కాలనీలలో అవసరమైన మౌళిక వసతులు వున్నాయా లేదా అన్న విషయాలు పరిశీలించి,మౌళిక వసతులు కల్పనకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్టాన్ని అభివృద్ధి పధంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరో సారి అవకాశం ఇచ్చి ముఖ్యంత్రిని చేస్తే రాష్టంలో పేద ప్రజలకు మరిన్ని అభివృద్ధి సంక్షేమ పధకాలను అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి,సినియర్ వైసిపి నాయకులు పాపకన్ను దయాకర్ రెడ్డి, బత్తిన పట్టాభి రామి రెడ్డి,నెల్లూరు రవీంధ్రా రెడ్డి, బిట్1సచివాలయం కన్వినర్‌లు మాదమాల పిచ్చి రెడ్డి, దమ్మాయి రమణయ్య,ఆరీఫా బేగం,బిట్ సచివాలయం కన్వినర్‌లుపెద్ద ఎత్తున వైసిపి నాయకులు,కార్యకర్తలు, యంపీడీఓ వీర్రాజు,తహాశిల్దార్ వై.సుభాషిణి, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులున్నారు.

## సభ్యులు సమిష్టిగా పనిచేస్తే మండలాభివృద్ధి సాధ్యం



**వింజమూరు, మే22ప్రభాతవార్త:** మండల అభివృద్ధికి ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు అందరూ కలిసి కృషిచేస్తేనే మండల అభివృద్ధి సాధ్యమని జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఎంపిడిఒ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఎంపిపి , ఎంపిడిఒతో సహ సభ్యులు కలసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం వేసవితాపం ఎక్కువగా ఉన్నందున మంచినీటి ఎద్దడి ఏర్పడుతుందని వెంటనే వాటిని పరిష్కరిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగాలన్నారు. సమావేశం ప్రారంభమైనప్పటి నుండి మెజార్టీ సభ్యులు తాము సూచించిన అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ఎంపిపి సూచించిన అభివృద్ధి పనులకు మెజార్టీ సభ్యులు ఆమోదం తెలపకపోవడంతో కొద్దిసేపు గందరగోల పరిస్థితి నెలకొనింది. దాంతో సభ్యులు తాము సూచించిన పనులకు మాత్రమే ఆమోదం తెలపాలని పట్టుబట్టారు. మండల స్థాయి అధికారులు తమతమ శాఖల్లో జరిగిన అభివృద్ధి పనులను సభలో వివరించారు. పిఆర్ ఎఇ తిరుమలయ్య మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తుండగా ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డిజోక్యం చేసుకుంటూ సచివాలయ భవనాలు పూర్తయినా ఆ ప్రాంతాలకు ప్రజలు వెళ్ళేందుకు రహదారి ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరవీటికిస్తీపురంలో మంజూరైన పనులు జరగడం లేదని ఎందుకు జరగలేదని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇని ప్రశ్నించారు. చాకలికొండలో పశువులు, జీవాలు ఎక్కువగా ఉన్నాయని వాటికి తాగునీటి బోర్లు ఏర్పాటు చేయాలని ఎంపిటిసి సభ్యులు డేగా వంశీ కోరారు. సుజాతనగర్ కాలనీ, గంగమిట్ట ప్రాంతాల్లో తాగునీటి సమస్య తాండవిస్తుందని , డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ప్రధానంగా జలజీవన్‌మిషన్ పథకం మండలంలో ఎందుకు అమలు కావడం లేదని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇని సభ్యులు ప్రశ్నించారు. ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో వింజమూరు-ఆత్మకూరు రహదారి, వింజమూరు-చాకలికొండ రహదారి పూర్తిగా దెబ్బతినిందని దాంతో ప్రయాణం నరకంగామారిందన్నారు. స్పందించిన ఆర్‌అండ్‌బి ఎఇ ప్రతిపాదనలు పంపామని అనుమతులు రాగానే పనులు చేపడతామన్నారు. ఉపాది హామీ కూలీలకు గిట్టుబాటు కూలీ వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనుకోని పరిస్థితుల్లో కూలి నగదు వారి ఖాతాల్లో నగదు పడకపోతే వారు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని ఎపిఒ నాగరాజు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ నల్లగొండ్ల సృజన, మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు , సర్పంచ్‌లు రొడ్డా వెంగమ్మ, ఖాజారసూల్ , ఉపసర్పంచ్ రమణారెడ్డి, సుబ్బలక్ష్మికుమారి, రమణయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్ళు



**వింజమూరు, మే22ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీలోని తక్కెళ్ళపాడులో గ్రామశక్తి పోలేరమ్మ అమ్మవారికి సోమవారం ఘనంగా భక్తులు పొంగళ్ళు నిర్వహించారు. మహాశక్తి స్వరూపిణి నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. అత్యంత భక్తిపారవశ్యంతో భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. ఈప్రాంతంలో ప్రతి ఏడాది మహాశక్తిని స్మరించుకుంటూ తమ మొక్కులను చెల్లించుకుంటారు. సంవత్సరాంతం తమ గ్రామాన్ని ప్రజలను దుష్టశక్తుల బారినుండి కాపాడడమే కాక గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ భక్తులు పొంగళ్ళుపెట్టి అమ్మవారికి నైవేధ్యాలు సమర్పించారు.

## టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత



**కావలి రూరల్, మే 22 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు టిడ్కో గృహాలకు సంబంధించి 33వ వార్డులోని లబ్దిదారులకు ఆ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో సోమవారం గృహాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు 50వేలు, లక్ష రూపాయలకు సంబంధించిన గృహాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేసి కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నాయకులు కందిశెట్టి రాఘవేంద్ర, దంతంశెట్టి సుబ్రమణ్యం, సచివాలయం కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, వార్డులోని గృహ సారధులు దారా సునీత, బైరవ సునీత, మంచిగలపాటి లక్ష్మీబాయి, గురజాల రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలంరెడ్డి వెంకురెడ్డికి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు



**కొడవలూరు మే 22 ప్రభాతవార్త:** కోవూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తండ్రి మరియు తెలుగుదేశంపార్టీ కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తాత పోలంరెడ్డి వెంకురెడ్డి ఈ నెల 16వతేదిన స్వర్గస్తులయినారు. ఈ సందర్భంగా సోమవారం కొడవలూరు మండలం, నార్త్ రాజుపాలెంలోని పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి నివాసంలో మాజీ మంత్రివర్యులు, పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. మాజీ కేంద్రమంత్రి పనబాకలక్ష్మీ, మాజీ మున్సిపాల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, రైతు సంఘం నాయకులు కోటిరెడ్డి మరియు వేనాటి సతీష్‌రెడ్డి పోలంరెడ్డి వెంకురెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## లైంగిక వేదింపులకు పాల్పడిన బిజెపి ఎంపీని తక్షణం శిక్షించాలి




**నెల్లూరు,మే22 ప్రభాతవార్త-విద్య** దేశ మహిళా రెజ్లర్స్ పై లైంగిక చర్యలకు పాల్పడిన భారతీయజన తాపార్టీ ఎంపీ బ్రిజ్జి భూషన్‌ను తక్షణం శిక్షించాలని డిమాండ్‌చేస్తూ అఖిలపక్ష నాయకులు సోమవారం నగరంలోని స్థానిక విఆర్‌సి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, ముస్లీం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియాలు మాట్లాడుతు క్రీడాకారిణిలపై లింగిక దాడులకు పాల్పడిన బిజెపి ఎంపీనీ తక్షణం అరెస్టు చేసి శిక్షించకుండా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ఆన్యాయం జరిగిందని బాధితురాల్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కొద్ది రోజులుగా ఆం దోళన చేపడుతున్నా వారి గోడు వినే నాధులే కరువయ్యారన్నారు. ప్రధాని మేధి బేటీ బచావో, బేటీ పడావో నిధాలు ఇస్తున్నారని, నిజజీవితంలో ఇందుకు పూర్తి విరుద్దంగా బిజెపి హయాంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. అత్యంత శక్తివంతమైన రెజ్లర్స్ కే దేశంలో రక్షణ లేకపోతే సాదారణ మహిళల పరిస్తితి ఎలా ఉంటుందో అర్ధమౌతుందన్నారు. మహిళా రెజ్లర్స్ ఆందోళనకు తాము పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని వెం టనే నిందితులను అరెస్టుచేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేప తామని హెచ్చరించారు. ఈ కార్ య్రకమంలో నాయకులు అజీజ్ , అహ్మద్, మున్నీ, షబ్బీర్, ఉస్మాన్, ఉమర్, హాఫీజ్, అఫ్జల్, షబ్బీర్, కరిముల్లా, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## కరేడులో వాలంటీర్లకు వందనం కార్యక్రమం



**ఉలవపాడు,మే22,ప్రభాతవార్త** వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సోమవారం 1.సచివాలయం 2.సచివాలయం3 సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామవాలంటీర్లకు చెంచమ్మ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం 3 పరిధిలో పనిచేస్తున్న వాలంటరీర్ల రవినూతన ప్రభాకర్‌ను సేవా వజ్ర పథకంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ప్రబముఖ పాత్ర పోషిస్తున్న వాలంటీర్లను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాయి మస్తానమ్మ,కరేడు పంచాయతీ సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి,కార్యదర్శి ఖాజాసంద్దాం,సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాగరం'లో వాలంటీర్లకు వందనం



**అనంతసాగరం,మే22ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఒ మధుసూధన్‌రావ్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ హాజరయ్యారు. అనంతరం అనంతసాగరం సచివాలయం 1,2 వాలంటీర్లకు శాలువాతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వరుసగా 3వ ఏడాది ఉత్తమ సేవలందిస్తున్న వాలంటీర్లకు 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమం ద్వారా సన్మానిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై అవగాహన కలిస్తూ పారదర్శకంగా లబ్ధిదారులను గుర్తించడం, అర్హులందరికీ లబ్ధి అందేలా సహకరించడం , ప్రతి 50ఇళ్ళకు ఒకరిగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి సేవా భావంతో లంచాలు, అవినీతి, వివక్షకు తావు లేకుండా సేవలందిస్తున్న వాలంటీర్ల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్‌కిషోర్, వెల్ఫేర్ అసిస్టెంట్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకులు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం



**నెల్లూరు అర్బన్,మే22,ప్రభాతవార్త** రెజ్లింగ్ మహి ళలపై లైంగిక వేదింపులు చేస్తున్న బిజెపి ఎంపీ బ్రిజ్జిభూషన్‌ను అరెస్టు చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు.జేసి కూర్మనాథ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్,ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియా మాట్లాడుతూ క్రీడాకారులను లైగింకంగా వేదింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దేశరాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా క్రీడాకారులు ఒకపక్క ప్రధాని మోధీ భేటిపడావో,భేటిబచావో అంటూనే మరోవైపు పాలనలో చూస్తే మహిళలకు రక్షణ కల్పించడంలో చిత్తశుద్ది చూపించడం లేదని,కుస్తీ పోటీల్లో మల్లహోధులుగా దృడంగా ఉన్న రెజ్లిస్ మహిళలకే రక్షణ లేకపోతే ఇక సాధారణ మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.బ్రిజ్‌భూషణ్ వలన లైంగికవేదింపులకు గురయ్యామని ఫిర్యాదు చేసి అనేక రూపాలలో ఆందోళనలు చేస్తూ చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్న వారి కంప్లైంట్‌పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.అత్యా చారాలు జరిగిన పలుచోట్ల నిందితులు బిజెపి వాల్లేనని తక్షణమే బ్రిడ్జి భూషణ్‌పై తగిన చర్యలు తీసుకోకపోతే రెజ్లిర్ మహిళలకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజీజ్,అహ్మద్,జనసేన నాయకులు షబ్బీర్,మౌలానా,అజీజ్,ఎస్‌డిపిఐ నాయకులు,అమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఉస్మాన్,ఉమర్,హాఫీజ్,అఫ్జల్,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ తరుపున కలెక్టర్‌కు వినతిపత్రం



**నెల్లూరు అర్బన్,మే22,ప్రభాతవార్త** సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో చుక్కల భూమి పరిష్కారం జీవో నెంబర్ 163 విషయంపై కలెక్టర్‌కు జనసేనపార్టీ తరుపున వినతిపత్రం అందజేశారు.వైసీపీ నాయకులు చెప్పేది కొండంత,చేసేది గోరంత అంటే పనితక్కువ మాటలు ఎక్కువ అని కొనియాడారు.రాష్ట్ర వ్యాప్తంగా 10లక్షల ఎకరాల చుక్కల భూమిని తాము మొత్తం ఉద్దరిస్తున్నట్లు,చుక్కల భూముల రైతుల కష్టాలు తమకు మొత్తం తెలిసినట్లు ప్రగల్బాలు సీఎం పలికారు.జిల్లాలో ఉన్న చుక్కల భూములు 72,112.46 ఎకరాల్లో జీవోను అనుసరించి 43270 భూములను ప్రభుత్వ నిషేదిత జాబితా నుంచి తొలగించామని చెప్పా క్షేత్రస్థాయి రికార్డులు పరిశీలించగా కేవలం 112సర్వే నంబర్ భూములు మాత్రమే అంటే దాదాపు 25వే ల ఎకరాలు మాత్రమే తొలగించింది.ఈ విషయమై గత నాలులు సంవత్సరాలుగా జనసేన పార్టీ ఆత్మకూరు ఇన్‌చార్జి నళిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో కొన్ని రోజులు నిరాహారదీక్ష జరిగింది.రాస్తారోకోలు ఆందోళన చేపట్టారు.ప్రభుత్వం చుక్కలభూముల రైతలకు న్యాయం జరగలేదు.రానున్న రోజుల్లో తమకి కావాల్సిన కొన్ని సర్వేల ప్రకారం కాకుండా అందరికీ న్యాయం జరిగేలా జనసేన పార్టీ తరుపున పోరాడతామని తెలిపారు.ఆత్మకూరు నియో జకవర్గ ఇన్‌చార్జి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,సిటీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి,సూళ్లూరుపేట ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,సర్వేపల్లి నాయకులు బొబ్బేపల్లి సురేష్‌నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి,జిల్లా నాయకులు రవికుమా ర్,హ రిరెడ్డి,కావలి నాయకులు వెంకటరమణ,ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్,అమీన్,షాజహాన్,మౌనేష్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మన్నేటి వెంకటరెడ్డి సేవలు అభినందనీయం




**ఉదయగిరి మే 22 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తహసిల్దారు కార్యాలయం ఎదురుగా మన పౌండేషన్ అధినేతమన్నేటి వెంకటరెడ్డి ఏర్పాటు చేసిన చలివే ంద్రం ప్రజల దాహార్తి తీరు స్తున్నాది. ఒక వేసవి తాపంమరో పక్క దాహం దింతో అల్లాపడిపోతున్న ప్రజలకు మనపౌండేషన్ వారు ఏర్పాటు చేసిన చల్లని చలివేంద్ర సేదతీ రుస్తుంది. సోమవారం నాడు ఉదయగిరి అరుంధతీయ వాడలో అనారోగ్యంతో బాధపడు తున్నన ల్లిపోగు పెంచలయ్యను పరామర్శించిన మన్నేటి వెంకటరెడ్డి ఆయనకు 10 వేలు ఆర్దిక సహాయం అందజేశారు. మాసయపేట గ్రామంలో ప్రమాదానికి గురైన యువకుడ్ని పరామర్శించి తక్షణ సహాయం కింద పది వేల రూపాయాలు అందజేశారు. అదే గ్రామానికి చెందిన మరియమ్మకు అడవిపంది దాడిలో గాయపడి నిన యువకుడికిఆర్దిక సహాయం అందజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకుడుగా సుపరిచితుడైన మన్నేటి వెంకటరెడ్డి మనపొండేషన్ ద్వారా ప్రజలకు సేవచేస్తు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది స్తున్నారు.మన్నేటి వెంకటరెడ్డి పేద ప్రజలకు చేస్తున్న సేవలను చూసి పలువురు ఆయనను అబినందనలతో ముంచెత్తుతున్నారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా రూ. 80 వేల బాండ్లు అందజేత



కోవూరు, మే 22ప్రభాతవార్త : కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పెళ్లకూరు కాలనీలో పర్యటించిన సందర్భంగా అనేకమంది బాదితులు తల్లిదండ్రులను కోల్పోయిన వారు ఆయనకు మొర వినిపించుకున్నారు. ఈ మేరకు ఆయన స్పందించి ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా రూ. 80 వేలకు బాండ్లను సోమవారం జరిగిన కార్యక్రమంలో బాధిత కుటుంబాలైన కె. ధన్వేష్ కుమార్, కె. ధన్యశ్రీ, అవినాష్, ఉన్నతిలకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత.పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీపీ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డిఉన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించాలి



**కోవూరు, మే 22ప్రభాతవార్త :** మండలంలోని అన్ని సచివాలయాల్లో పనిచేసే సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వం నిర్దేశించిన వేళలు తప్పక పాటించాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీలోని సచివాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చే అర్జీలకుతు పరిష్కారాన్ని చూపాల న్నారు. అదేవిధంగా ప్రతి సచివాలయంలో తప్పనిసరిగా తనిఖీ రిజిస్టర్ ఏర్పాటు చేసి ఉండాలన్నారు. స్పందనలో వచ్చే అర్జీలకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మస్తాన్, గ్రామ రెవెన్యూ అధికారి రమణమ్మ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## వాలింటర్లకు ఘన సన్మానం



ఉదయగిరి మే 22 **ప్రభాతవార్త**ఉదయగిరి మండలంలోని శకునాలపల్లి ,పుల్లాయిపల్లి,తిరుమలాపురం పంచాయితీలోని సచివాలయాలలో వాలంటీర్లకు " వాలింటర్లకు వందన " కార్యక్రమం జరిగిం ది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న ఉదయగిరి జడ్‌పిటిసి మోడి రామాంజనేయులు మా ట్లాడుతు 50 కుటుంబాల పరిధిలో వాలింటర్లను ఏర్పాటు చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన అద్బు తమని కొనియాడారు.ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉంటున్న వాలంటీర్లకు ప్రోత్సహాకాలు అందిస్తు ఎప్పటికప్పుడు వారిని ఉత్తేజ పరుస్తు సంక్షేమపధకాలు ప్రజల చెంతకు చేరే విధంగా కృషి చేస్తున్న సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈవాలంటీర్లలలో ప్రతి ఒక్కరు ముందు ముందు రోజులలో బాధ్యతగా పని చేయాలని ఆయనకోరారు.ఈకార్యక్రమంలో కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి,కృష్టారెడ్డి,జిల్లా కో -ఆప్షన్ సభ్యులు గాజుల తాజావుద్దీన్,ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్,వాలింటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరం



**నెల్లూరు,మే22 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక రంగనాయకుల పేట శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా సాగుతుంది. ఇందులో భాగంగా సోమవారం ప్రజా సైన్స్ వేదిక నాయకులు ఆధ్వర్యంలో విద్యార్థులకు పేర్లలో దాగిఉన్న విషయాలను తెలుసుకున్నారు. ఈ వేసవి శిక్షణా శిబిరాను అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని స్థానిక గ్రంధాలయ అధికారి అరుణ పేర్కొన్నారు.

## "డ్రోన్‌తో " రైతులు మందుల పిచికారిపై అవగాహన



పొదలకూరు మే 22 ప్రభాతవార్త పొదలకూరు మండలంలోని తాటిపర్తి గ్రామంలో సోమవారం రైతులకు పొలంలో మందుల పిచికారీ స్ప్రే చేయడంపై ఉపయోగించు డ్రోన్ పరికరంపై అవగాహన మరియు ప్రదర్శన పనిచేయు విధానంపై రైతులకువిశిదీకరించడం అయినదని పొదలకూరు సబ్ డివిజన్ ఏడిఎ శివనాయక్ ఆద్వర్యంలో వ్యవసాయాధికారి వాసు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గరుడ ఏరు స్పేస్ కు చెందిన ప్రతినిధులు మరియు కిసాన్ డ్రోన్ కు సంబంధించిన శ్రీనివాసులురెడ్డి రైతుల సందేహాలకు సమాధానాలు చెప్పివారి అనుమానాలను నివృతి చేసిఉపయోగించు విధానాన్ని ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో పొదల కూరు సబ్‌డివిజన్ ఏడిఎ శివనాయక్,మండల వ్యవసాయాధికారి వాసు,తాటిపర్తి ,నల్లపాళెం,మహ్మదాపురం, నేదురుపల్లి,విరువూరు గ్రామవ్యవసాయకులు,ఆర్‌బికెకి చెందిన రైతులుపాల్గో న్నారు. గరుడ డ్రోన్స్ డీలర్స్ దండిపాణి ఆగ్రోస్ వారు కూడా పాల్గొని డ్రోన్ వల్ల రైతులకు కలుగు ప్రయోజనాలు వివరించారు.

## పశువుల నీటి గుంటను ఆక్రమించిన వారిపై చర్యతీసుకోవాలి



సంగం మే 22 ప్రభాతవార్త సంగం మండలం తరువాయి గ్రామంలో పశువుల నీటి కోసం కేటాయించిన గుంటను ఆక్రమించిన వారిపైన చర్య తీసుకోవాలని ఆల్ ఇండియా ఎస్‌సి,ఎస్‌టి బిసి మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంటా నరసింహులు తహసిల్దారుకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తరువాయి గ్రామ పొలిమేరలో కావలి కాలువ బ్రిడ్జి నుండి అడివిపొలాలకు వెల్లే దేవుడు బాట పక్కన కలికేరి గుంటని ఎన్ఆర్ జిఎస్ నిదులతో అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన తెలిపారు.అయితే ఈగుంటను కొంతమంది ఆక్రమించారని ఆయన తెలిపారు.ఈ గుంటను ఆక్రమించిన విషయం గతంలో రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు కూడా తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు.అయితే అధికారులు యాక్షన్ తీసుకోలేదని ఆయన తెలిపారు. అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూములకు ఆర్ఒఆర్ చట్ట ప్రకారం కాకుండా రెవిన్యూ అధికారులు ఇష్టానుసారంగా పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నారని జిల్లా కలెక్టర్ దీనిపైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## వంశీరాం బిల్డర్స్ వితరణ స్ఫూర్తిదాయకం



కోవూరు మే 22 ప్రభాతవార్త దేవాలయ అభివృద్ధికి తమ వంతులో భాగంగా వంశీరాం బిల్డర్స్ అదినేతలు సుబ్బారెడ్డి జ్యోతిరెడ్డి దంపతులు 1.27 లక్షల నిధులు అందచేయడం ఇతరులకు స్ఫూర్తి దాయకమని కోవూరు ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక శివాలయంలో సోమవారం రాత్రి దాతలు ఇచ్చిన నిదులను వంశీదర్‌రెడ్డి కోవూరు ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి చేతులు మీదుగా ఆలయ ఇఒ దర్గయ్య, చైర్మన్ సురేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంతో పెద్దమనస్సుతో వంశీరాం బిల్డర్స్ అధినేతలు దేవాలయ అభివృద్ధికి నిధులు ఇవ్వడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినంది స్తు న్నామని అన్నారు. ఇప్పటికే ఈ ఆలయ అభివృద్ధికి దాత సహకారంతో ఎమ్మెల్యే సూచనల మేరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.ఈకార్య క్రమంలో ఆలయ దర్మకర్తల మండలి సభ్యులు ఏ.హనుమారెడ్డి,పాటూరు మోహన్,మస్తానమ్మ, వైసిపి నాయకులు అనూప్‌రెడ్డి, నాగ రాజు,జగదీష్,తదితరులున్నారు. అంతక ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడేషన్లు మంజూరు చేయాలి



కావలి, మే 22 ప్రభాతవార్త అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడేషన్లు మంజూరు చేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల్ని అరికట్టాలని కావలి జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు సోమవారం కావలిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కావలి ఆర్డీవో శీనానాయక్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల జర్నలిస్టులపై తరుచుగా దాడులు జరుగుతున్నాయన్నారు. దాడులు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు భద్రత కల్పించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేసి సంక్షేమ ఫలాలు అర్హులకు అందించాలి




**బిట్రగుంట, మే 22 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులకు అందించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల కోసం నిధులు కొరవడినప్పటికీ అందరికి పారదర్శకంగా అందాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయంతో అమలు చేస్తున్నారన్నారు. ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలు అందినప్పుడే వారు ఒకరిపై ఆధారపడకుండా జీవనం సాగించేదానికి అవకాశం వుందన్నారు. జగనన్న పేదలందరికీ ఇళ్లు అనే అంశంపై సమీక్షిస్తూ ఇప్పటి వరకు లేఅవుట్లలో నిర్మాణంలో వున్న పక్కా గృహాలన్ని త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దాంతో పాటు సొంత స్థలం వుండి పక్కా గృహం ఎవరకైతే అవసరం వుందో వారిని గుర్తించి వారికి కూడా పక్కా గృహాలు మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఎంపిపి మేకల సుజాత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఇన్‌చార్జ్ ఎంపిడివో సుబ్బారావు, తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి



**బిట్రగుంట, మే 22 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ వార్డు వాలంటీర్ల వ్యవస్థలో పనిచేసే వాలంటీర్ల సేవలు వేతనాలతో కాకుండా సేవాభావంతో చూడాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలంలోని ముంగమూరు, అల్లిమడుగు, కోవూరుపల్లి, విశ్వనాథరావుపేట, బోగోలు గ్రామాల్లోని సచివాలయాల్లో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. నిస్వార్థంగా, పారదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారి గడపకే వెళ్లి అందించడం ఎంతైనా ప్రశంసనీయమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ వ్యవస్థను ఏర్పాటు చేసి వారి ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. వాలంటీర్ల సేవలను గుర్తించేందుకు ప్రతి ఏట ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు కూడా మరింత సమర్ధవంతంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, గృహ సారధులు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు. విశ్వనాథరావుపేటలో జరిగిన కార్యక్రమంలో బిట్ 1, బిట్ 2 సచివాలయ వాలంటీర్లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గందూరు మంజుల, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజు, మండల కన్వీనర్ మద్దిబోయిన రఘు, పార్టీ నేతలు గందూరు శ్రీనివాసులు, కర్తం సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో బిట్రగుంట రైల్వే అభివృద్ధికి కృషి చేస్తా



**బిట్రగుంట, మే 22 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంటకు రైల్వే పరంగా పూర్వ వైభవం తెచ్చేందుకు, స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు అందరి సహకారం తీసుకుంటానని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ, జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్, ప్రజాసంఘాలు ఆయనను సోమవారం కలిసి రైల్వే సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే అభివృద్ధి విషయం తనకు బాగా గుర్తుందని అయితే సమయం కోసం అందరి సహకారం తీసుకుని కృషి చేస్తానన్నారు. వారు బీద మస్తాన్‌రావుకు ఇచ్చిన వినతి పత్రంలో కరోనాకు ముందు బిట్రగుంటలో గతంలో నిలిచే బొకారో, అండమాన్, కాకినాడ-తిరుపతి ప్యాసింజర్ రైలును యధావిధిగా నిలుపుదల చేయాలని, ఇంటర్‌సిటీ, జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లకు బిట్రగుంటలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేయగా ఈ విషయంపై రైల్వే అధికారులకు మాట్లాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు.

## గర్భిణీలు బీపీపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**నెల్లూరు మే 22, ప్రభాతవార్త-వైద్యం** గర్భం దాల్చినప్పుడు కనిపించే రక్తపోటు ప్రమాదకరమని దానికి తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రసూతి విభాగాధిపతి డాక్టర్ గీతాలక్ష్మి పేర్కొన్నారు. ప్రపంచ ప్రీ ఎక్లాంప్సియా ( ఫిట్) దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆసుపత్రిలోని గర్భిణీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తపోటు 140/90 కన్నా ఎక్కువ ఉన్నా ప్రమాదకరమన్నారు. మొదటిసారి కాన్పు జరిగేటప్పుడు కానీ పెద్ద వయస్సులో గర్భం దాల్చినప్పుడు, అతి చిన్న వయస్సులో గర్భం దాల్చినప్పుడు రక్తపోటు వల్ల ఫిట్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. బీపీ, షుగరు ఉంటే కిడ్నీ లాంటి అవయవాలు దెబ్బతినే అవకాశం ఉందని వెల్లడించారు. గర్భిణీల్లో 23శాతం మరణాలకు దారి తీస్తుందన్నారు. అలాగే డెలివరీ అయిన ఆరు వారాల తరువాత మూత్రంలో ప్రోటీన్ పోయినా, రక్తపోటు ఉన్నా ఫిట్స్ వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. వాంతులు, వికారం, కుడివైపున ఉన్న లివర్‌లోనొప్పి, యూరిన్ సరిగా రాకపోవడం లాంటి లక్షణాలు ఉంటే అలాంటి గర్భవతులు తక్షణమే సమీప గైనకాలజిస్టును కలిసి బీపీ చెక్ చేయించుకోవాలన్నారు. బీపీని అదుపులో ఉంచుకుంటే గర్భిణీకి ఎలాంటి ఆపదా రాదన్నారు.

## చేజర్ల పరామర్శలు



కోవూరు, మే 22 ప్రభాతవార్త : కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు టీడీపీ సీనియర్ నాయకులు నాగారెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు సోమవారం వారి కుటుంబ సభ్యులను జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరు రెడ్డి పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. టీడీపీ నాయకులు రవికుమార్, సోమా గోపాల్, విజయ్, మురళీకృష్ణారెడ్డి, బి. మల్లికార్జున, తదితరులు ఉన్నారు. పాటూరు గ్రామ టీడీపీ సీనియర్‌నాయకు లు పృద్వీశ్రీనివాసులు సతీమణిఇటీవల మృతిచెందగావారి కుటుంబసభ్యులను కూడా ఆయన పరామర్శించారు.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారుల్ని అభినందించిన బీద



**కావలి రూరల్, మే 22 ప్రభాతవార్త** వెస్ట్ గోదావరి జిల్లా పాలకొల్లులో ఇటీవల జరిగిన 6వ యూత్ బాస్కెట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలి బాస్కెట్‌బాల్ శిక్షకులు పి.జోసెఫ్‌కుమార్ పర్యవేక్షణలో కావలి నుండి క్రీడాకారులు పాల్గొని రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించిన బాస్కెట్‌బాల్ విజేతలను అభి నందించారు. అనంతరం బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ బాస్కెట్‌బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం కావలి విద్యార్థులు సాధించడం సంతోషంగా వుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, అన్ని రంగాల్లో ప్రతిభను చాటాలని కోరారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతిగా పది వేల రూపా యలు అందజేశారు. ఈ సందర్భంగా బీద మస్తాన్‌రావుకు క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్, బాస్కెట్‌బాల్ శిక్షకులు జోసెఫ్‌కు మార్, క్రీడాకారులు పాల్గొన్నారు.




## నాడు శత్రువులు- నేడు మిత్రులు



**ఉదయగిరి మే 22 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో రాజకీయ సమీకరణలు అతి వేగంగా మారుతున్నాయి. ఎవరికి వారు తమ ఆధిక్యాని ్న అధిష్టానం ముందు నిరూపించుకోవడానికి టిడిపి నేతలు పోటీ పడుతున్నారు. ఒకప్పుడు బద్ధ శత్రువులుగా ఉన్న వారు నేడు మిత్రులుగా మారారు. మన పౌండేషన్ అధినేత మన్నెటి వెంకటరెడ్డి గృహంలో అతిరథ మహారదులు అందరు సమావేశమైయ్యారు. గానుగపంటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రాములవారి దేవస్థాన ప్రారంబోత్సవానికి అతిరథ మహారదులైన రాజకీయ నాయకులందరు ఒకచోట కలిశారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు , మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపిరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నుబోయిన చెంచలబాబుయాదవ్ , మాజీ ఎఎంసి చైర్మన్ మన్నెటి వెంకటరెడ్డి, జిల్లా ఎస్‌సిసెల్ నాయకులు కాకి ప్రసాద్, తెలుగుదేశం పార్టీనాయకులు నల్లిపోగురాజా, రాముల వారి కల్యాణ మహోత్సవానికి హాజరైయ్యారు రాముల వారి కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు, కల్యాణం చూసే దానికన్నా అతిరథమహారదులందరు ఒక చోట కలిసి ఇష్టాగోష్టిగా మాట్లాడుకోవడం ఆసక్తికరంగా తిలకిస్తు చర్చించుకున్నారు. బొల్లినేని రామారావు ఉదయగిరి నియోజవకర్గంలోని రాజకీయ నాయకులందర్ని ఒకతాటిపైకి తీసుకొని వచ్చి ప్రజలలో టిడిపి నాయకత్వంపైన భరోసా కల్పిస్తు తన ప్రాభాల్యాన్ని పెంచుకుంటున్నారు.

## మాలేపాటిని గృహ నిర్బంధం చేసిన పోలీసులు



**కావలి, మే 22 ప్రభాతవార్త** టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని పోలీసులు చుట్టుముట్టి గృహ నిర్బంధం చేశారు. గ్రావెల్ మాఫియా అక్రమాలపై చర్యలు చేపట్టాలని సోమవారం టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆర్డీవో కార్యాలయానికి వెళ్లే కార్యక్రమాన్ని మాలేపాటి చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కావలి టిడిపి కార్యాలయాన్ని చుట్టుముట్టారు. మాలేపాటి ఈ ఆకస్మిక పరిణామానికి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాటం చేయడం తప్పా అంటూ పోలీసులను నిలదీశారు. కావలి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం తాను ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధంగా వున్నానని, ఎటువంటి పోరాటైనా చేస్తానని పోలీసులకు హెచ్చరికలు చేశారు. పోలీస్ డౌన్..డౌన్ అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. పోలీసుల వలయాన్ని ఛేదించుకొని టిడిపి నేతలు, కార్యకర్తలతో ప్రదర్శనగా మాలేపాటి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు.

## ముఖ్యమంత్రి మానస పుత్రిక.. వలంటీర్ వ్యవస్థ



కోవూరు, మే 22ప్రభాతవార్త : భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం మన రాష్ట్రంలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ , వలంటీర్ వ్యవస్థలు మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా మారుతున్నాయని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన వారందరికీ అందించడంలో వలంటీర్లు పోషిస్తున్న పాత్ర ఎనలేనిదన్నారు. వలంటీర్లు కూడా ముఖ్యమంత్రి వారిపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వ పథకాలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. వారు జీతాల కోసం పనిచేయడం లేదని, కేవలం ముఖ్యమంత్రి చూపిస్తున్న చొరవ , ప్రభుత్వ పథకాలు ఇవ్వడంలో వారికి కలిగిన ఆత్మ సంతృప్తే ప్రధానం అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో వలంటీర్లు పోషించిన పాత్ర కొనియాడదగినదన్నారు. అటువంటి కీలకపాత్ర పోషిస్తున్న వలంటీర్లకు ఇప్పటికే రెండు పర్యాయాలు వారికి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పేరిట సత్కారం చేయడమే కాకుండా ప్రభుత్వం ద్వారా వారికి పారితోషకాలు సైతం అందజేసే కార్యక్రమాలను ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. ప్రస్తుతం మూడవ పర్యాయం వారికి ఈ సన్మాన కార్యక్రమాలను చేపట్టడం జరు గుతుందన్నారు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఏ ఇంటికి వెళ్లినా వలంటీర్ల గురించి ఆఇంటి యజమానిని ప్రశ్నిస్తే వలంటీర్ల గురించి వారు చెప్పిన మాటలు తనకెంతో ఆనందం కలిగించా యన్నారు. 1వ తేది వేకువ జామునే తలుపు తట్టి లేపి పింఛన్ ఇస్తున్నారని, ఇంకా ఏమైనా ప్రభుత్వ పథకాలు రాకపోతే వాటిని అందించేలా వారు పోషిస్తున్న పాత్ర ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. కోవూరు నియోజకవరనగ పరిధిలో ఐదు మందికి సేవా వజ్ర అవార్డులను ఒక్కొక్కరికి 30 వేలచొప్పున, 30 మందికి 20 వేల చొప్పున, సేవా మిత్ర పేరిట 1395 మందికి ఒక్కొక్కరికీ 10 వేల చొప్పున పారితోషకాలను అందజేస్తూ వారికి ప్రశంసా పత్రంతో పాటు శాలువాతో సత్కరించడం జరిగిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలతలు ప్రసంగించారు. అనంతరం కొంతమంది వలంటీర్లు తన అను భవాలను సమావేశంలో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, వెలుగు ఏపీఎం వెంకటస్వామి, పదుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు , ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

## హజ్ యాత్రకు ఎయిర్ ఇండియా ప్రత్యేక విమానాలు

**నెల్లూరు, మే22 ప్రభాత వార్త-విద్య** హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణీకులకు మరింత సౌకర్య వంతమైన ప్రయాణాని తక్కువ దరలో అందించేందుకుతమ సం స్థ ప్రత్యేక విమానాలను నడుప నుందని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ,ఎయిర్ ఏషియా ఇం డియా ఎండి అకోల్ సింగ్ పేర్కొ న్నారు. సోమవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఏటా హజ్‌కు వెళ్లే యాత్రీకుల సంఖ్య పెరుగుతుందన్నారు. వీరిని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు దేశంలోనే ప్రముఖ విమానయాన సంస్థల్లో ఒకటైనతాము దేశంలోని నాలుగు ప్రధాన నగరాలనుండి సౌదీ అరేబియాలోని జెద్దా, మదీనాకు ప్రత్యేక విమానాలను నడుపనున్నామన్నారు. 19000 మంది ప్రయా ణీకులను హజ్ చేరవేసేందుకు ప్రణాళికలను సిద్దం చేశామన్నారు. ఇందులో భాగంగా మెదటి విమానం ఎ15451 జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రారంబించటం జరిగిందన్నారు. మెదటి దశ కార్యకలాపాలను మే 21నుండి జూన్ 21వరకు నిర్వహిస్తామన్నారు. ఎయిర్ ఇండియా సిఈఓ , కాంప్‌బెల్ విల్సన్ మాట్లాడుతు హజ్ యాత్ర కోసం చెన్నై, జైపూర్‌లనుండి తమ ప్రత్యేక విమానాల సర్వీసులను తిరిగి ప్రారంబించటం సంతోషంగా ఉందన్నారు. రెండవ దశలో జులై 13నుండి ఆగస్టు2 వరకు విమాన సర్వీసులను నడుపనునా ్నమన్నారు. ప్రయాణీకులకు మరింత ఉత్తమమైన సేవలు అందించేందుకు తమ సంస్థ నిత్యం పనిచేస్తూనే ఉంటుందని

## మొబీనా సుల్తానాను ఆదర్శంగా తీసుకోవాలి



కోవూరు, మే 22ప్రభాతవార్త : ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కోవూరు నియోజకవర్గ పరిధిలోనే 586 మార్కులు సాధించిన మొబీనా సుల్తానాను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాంశాలకు చెందిన ఈ విద్యార్థిని 586 మార్కులు సాధించడం పట్ల పదుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి 10 వేల రూపాయలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే .. మల్లికార్జున్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఈ విద్యార్థినికి 25 వేల రూపాయలు పారితోషకంగా అందజేయనున్నట్లు సభికుల హర్షధ్వానాల మధ్య ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత. పదుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డిఉన్నారు. ,

## నేషనల్ కర్రసాము పోటీలకు అర్హత సాధించిన సింహపురి కరాటే అకాడమీ విద్యార్థులు




ముత్తుకూరు, మే22, ప్రభాతవార్త ముత్తుకూరు మండలం సింహపురి కరాటే అకాడమీ విద్యార్థులు కోయంబత్తూరులో జరిగిన సిలంబం అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సిలంబం(కర్రసామి) ఛాంపియన్షిప్ పోటీల్లో సత్తా చాటారు. మాస్టర్ ధనుష్ ఆధ్వర్యంలో సింహపురి కరాటే అకాడమీ విద్యార్థుల ఆధ్వర్యంలో కోయంబత్తూరులోని డాన్ బోస్కో స్కూల్ నందు కర్రసాము పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో సిలంబం అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ మహమ్మద్ అన్సర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న సింహపురి ఆకాడమీ విద్యార్థుల్లో జ్యోతి గోల్డ్ మెడల్ సాధించింది. ఇంటర్నేషనల్‌కు అర్హత సాధించింది. అలాగే స్నేహలత, మౌనిక సిల్వర్ మెడల్స్, సుప్రియ, నిఖిల్‌కుమార్ కాంస్య మెడల్స్ సాధించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఇంటర్నేషనల్ సిలంబం పోటీకి అర్హత సాధించారు. అకాడమిమాస్టర్ ధనుష్ ఆధ్వర్యంలో అనేక పోటీల్లో విద్యార్థులు పాల్గొని నేషనల్, ఇంటర్నేషనల్ పోటీల్లో అర్హత సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నారు. విద్యార్థులకుకరాటే పోటీల్లో మంచి మెలకువలు నేర్పి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతామని మాస్టర్ తెలిపారు. అలాగే ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సాహం ఇస్తే మరిన్ని పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు సంపాదించి పెడతారని మాస్టర్ ఈ సందర్భంగా అన్నారు.

## వైభవంగా కామాక్షితాయి సనిదిలో వడయతి ఉత్సవాలు



బుచ్చి మే 22 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన తరువాత జరిగే వడయతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం నిర్వహించిన వడయతి ఉత్సవాలకు ఉభయకర్తలుగా వారణాశి వెంకట శివ గంగాప్రసాద్-అరుణాదేవి వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

## గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్లూరు, మే 22 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాడులో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కరపత్రాల ద్వారా జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. సచివాలయాల పరిధిలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. తెలుగుదేశం, ప్రతిపక్షాలు ఏకమైనా 2024 ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీరామకృష్ణ, కమిషనర్ ఫణికుమార్, అల్లూరు మండల వైసిపి అధ్యక్షులు దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, మునిరాజా, ఎంఇవో నాగేశ్వరరావు, నిమ్మల భాస్కర్, దైవాదీనం, ఉస్మాన్ షరీఫ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.